# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 11. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 12. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | విహారి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 13. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 14. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 16. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 17. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | ... | రు. 30-00 | రు. 25-00 |
| 18. | ఇరాక్ డైరీ | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 19. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 20. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 21. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 22. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 23. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 24. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 25. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 26. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 27. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 28. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 29. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 30. | రమణీయం | అనామకుడు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 31. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 32. | కథాప్రహేళిక కథలు | విహారి మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 33. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 34. | చంద్ర కార్టూన్లు | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 35. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 36. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 37. | శీలమా అది ఏమి? | అనామకుడు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 38. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 39. | శంఖారావం | తురగా జయశ్యామల | ... | రు. 80-00 | రు. 70-00 |
| 40. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 41. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 42. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | ... | రు. 50-00 | రు. 40-00 |
| 43. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 44. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 45. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 46. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 47. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | ... | రు. 150-00 | రు. 130-00 |
| 48. | శ్రీసుభా కథలు | శ్రీసుభా | ... | రు. 150-00 | రు. 130-00 |
| 49. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# చందాదారులకు ముఖ్యవిజ్ఞప్తి!

ఇంటింటపత్రిక

'**రచన**' ప్రారంభించిన నాటి నుంచీ....

- ఒక్కసారి మాత్రం ధరను పెంచడం జరిగింది.
- పోస్టల్ ధరలు రెండుసార్లు పెరిగాయి
- అగ్గిపెట్టె ధర రెట్టింపయి రూపాయికి చేరింది. అలాగే అన్నీనూ!
- చందాదారులకు పత్రికపంపే బ్రవున్ కవర్ ధర 60 పైసల నుండి 190 పైసలకు చేరింది.
- న్యూస్ ప్రింట్ ధర రెట్టింపు అయింది.
- రవాణా ఖర్చులు మూడింతలయ్యేయి.
- చందాదారులకు పంపే ప్రతి ఒక్క ప్రతికీ, పోస్టేజి కాకుండా, 15 పైసలు సర్వీసు ఛార్జీ కట్టాలి పోస్టల్ వారికి.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాలుగా పత్రికా నిర్వహణా వ్యయం భారీగా పెరిగిపోయి విశ్వరూప స్థాయిని చేరుకొంది. కర్ణుడి చావుకి కారణాలనేకం అన్నట్లుగా ఉంది పత్రికా నిర్వహణ పరిస్థితి. దీనికి తోడు –

*The Indian Postal Dept revised Foreign Postal Rates from 1st Sept 2008. The increase is very... very....very... high.... three folds. As per new rates the Surface Mail charges itself are more than the present Air Mail charges for Rachana mailing abroad. Earlier when the rates were revised during 1999 we have absorbed the increase. In addition, the existing Service "Registered Newspaper" has been discontinued. Hence we are, now, compelled to revise the Abroad Subscription rates, keeping view the revised Foreign Postal Rates, which will be effective from January 2009 issue. Trust all our Abroad subscribers will take the matter in its correct perspective and cooperate, in future also.*

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్రిక మనుగడ కోసం పత్రిక ధరను ఇరవై అయిదు శాతం మాత్రమే పెంచుతున్నాము.

తదనుగుణంగా సబ్‌స్క్రిప్షన్ రేట్లను స్వల్పంగా సవరిస్తున్నాము. విదేశీ సబ్‌స్క్రిప్షన్ రేట్లను కొత్త పోస్టల్ రేట్లను దృష్టిలో ఉంచుకొని సవరిస్తున్నాము.

**విడి ప్రతి వెల : రు. 25/-   US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

**12 సంచికలకు :: రు. 270 మాత్రమే!**
**(రు. 30 ఆదా!)**
**24 సంచికలకు :: రు. 510 మాత్రమే!**
**(రు. 90 ఆదా!)**
**36 సంచికలకు :: రు. 765 మాత్రమే!**
**(రు. 135 ఆదా!)**
**48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!**
**(రు. 180 ఆదా!)**
**60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!**
**(రు. 225 ఆదా!)**
**100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!**
**(రు. 400 ఆదా!)**
**జీవిత చందా : రు. 6000 మాత్రమే!**

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
**12 సంచికలకు - US $ 66 (US $ 18** ఆదా!)
**60 సంచికలకు - US $ 330 (US $ 90** ఆదా!)
**జీవిత చందా - US $ 400**

**ఎయిర్ మెయిల్ ద్వారా**
**12 సంచికలకు - US $ 105 (US $ 18** ఆదా!)
**60 సంచికలకు - US $ 368 (US $ 90** ఆదా!)
**జీవిత చందా - US $ 450**

**గమనిక :**

- ప్రస్తుత స్వదేశీ చందాదారుల కాలపరిమితిలో మార్పు ఉండదు. చందా పొడిగించుకునేటప్పుడు కొత్త రేట్లు వర్తిస్తాయి.
- ప్రస్తుత విదేశీ చందాదారుల కాలపరిమితి పెరిగిన ఫారిన్ పోస్టల్ రేట్ల ప్రకారం సవరించబడ్డాయి.
- సవరించిన రేట్లు జనవరి 2009 నుండి అమల్లోకి వచ్చాయి.
- ఇక మీదట కొత్త చందాదారులు / పొడిగింపు చందాదారులు జనవరి 2009 సంచిక నుండి ప్రచురింపబడే చందా కూపన్లను మాత్రమే పూర్తిచేసి పంపాలి. పాత సంచికల లోనివి వాడరాదు.

రచనాభిమానులందరూ ఈ స్వల్పభారాన్ని భరించి ఎప్పటిలా తమ సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాము.

**- సంపాదకుడు**

రచన
ఇంటింటిపత్రిక

సంపుటి : 9
సంచిక : 2
మే : 2009

197

పేజీలు : 100
వెల :
రూ. 25/-

ముఖచిత్రం : **బుద్ధజయంతి**   చిత్రకారుడు : **బాలి**

చిరునామా : 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044. ఫోన్ : (ఆ) : 27071500
(ఇ) : 27077599
email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net

**సంపాదకీయం..... 5**

**ప్రత్యేకరచన :: దేవరకొండ వెంకట రుక్మిణి 20**

## కథలు

అనగనగా ఒక మంచి కథ :

యాదృచ్ఛికం - మాధురి 10

సోది - తాడికొండ కె.శివకుమారశర్మ 38

ముళ్లు - చంద్రశేఖర్ ఇండ్ల 45

ప్రియమైన నీకు - కృష్ణప్రియ 50

అంతరాలు - ఆదూరి వెంకట సీతారామమూర్తి 55

కథాప్రహేళిక కథ :: అమృతవర్షిణి
- పాండ్రంకి సుబ్రమణి 60

తిరుపల్లె - 'ఎలనార' 70

హత్య - రుక్మిణి 74

మంటలు! మంటలు!! మంటలు!!!
- ఘండికోట బ్రహ్మాజీరావు 79

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ :: నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 6

సాహితీ వైద్యం - వసుంధర 30

## సీరియల్ రచనలు

మహాద్భుత మందుల మాంత్రికుడు
- *కవన శర్మ* 19

రాధాకళ్యాణం - *అల్లాడ స్నేహలత* 85

అమెరికామెడీ కబుర్లు - *వంగూరి చిట్టెన్ రాజు* 95

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో కథకులు.....**

బలభద్రపాత్రుని రమణి; మూలా రవికుమార్;
మంథా భానుమతి; పాలెపు బుచ్చిరాజు; శివాని
తదితరులు.....

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041
***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

# కథల పోటీల ఫలితాలు

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు నిర్వహించిన కథల పోటీకి మంచి స్పందనే లభించింది. లబ్ధప్రతిష్టులైన రచయితలు కూడా ఈ పోటీలో పాల్గొనడం విశేషం. 20-20 క్రికెట్ మ్యాచ్‌లు కుర్రాళ్ళకేనని అన్నా అందులో సీనియర్లూ రాణించడం మనం చూస్తున్నాం. అలాగే కథల పోటీల్లోనూ కొందరు సీనియర్స్ కుర్రాళ్ళతో పోటీపడి రాణించడం విశేషం.

**250 అమెరికన్ డాలర్ల చొప్పున బహుమతులు పొందిన ఐదు కథలు :**

*విదేశాంధ్ర కథకులు :*

గమ్యంలేని ప్రయాణాలు - నిర్మలాదిత్య

గ్రక్కున విడువంగవలయు.... - రామలింగశర్మ దంతుర్తి

*స్వదేశాంధ్ర కథకులు :*

కొలిమి - మేరెడ్డి యాదగిరిరెడ్డి

ముసుగు - అవసరాల రామకృష్ణారావు

మాయసోకని పల్లె - పి.వి. శేషారత్నం

కౌముది - రచన సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీ ఫలితాలు ఇదే సంచికలో ప్రచురించడం జరిగింది.

ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేసిన కథకులందరికీ కృతజ్ఞతాభివందనాలు!

శాయి

**197**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!



# భార్గవీరావు స్మారక అనువాద కథా పురస్కారం

భార్గవి టాగెట్, నేనూ చిన్నతనంలో మద్రాసులో చెట్టాపట్టాలేసుకుని బాలానందం, ఆటవిడుపు కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండేవాళ్ళం. అప్పుడే కె.యస్.ప్రకాశరావుగారి 'బాలానందం (బూరెల మూకుడు – కొంటె కెష్టయ్య – రాజయోగం)' సినిమాలో కలిసి వేషాలు వేశాం. అప్పటి మా స్నేహానుబంధం పెద్దవాళ్ళమయినా కొనసాగుతూనే వచ్చింది. పిల్లల దగ్గరికి అమెరికా వెళ్ళేముందు ఇద్దరం ఐమాక్స్‌లో 'మార్నింగ్ రాగ' సినిమా చూసేం. అప్పుడే తనని చివరిసారిగా చూద్దం. జూన్ 2008 'రచన' సంపాదకీయం ద్వారా భార్గవి అకస్మాత్తుగా వెళ్ళిపోయిందని తెలుసుకుని దుఃఖిత నయ్యేను. తన జ్ఞాపకాలు ఎప్పుడూ వెన్నంటే ఉంటున్నాయి.

తన ధర్మపత్ని జ్ఞాపకంగా 'రచన'లో తెలుగు సంవత్సరంలో ప్రచురింపబడ్డ అనువాద కథలలో ఒకదాని అనువాదకునికి రు. 5,000/– పురస్కారం అందజేయాలని డా॥ ఎస్.బి. ప్రభంజనరావుగారు తలపోసి ఆచరణలో పెట్టడం చాలా సంతోషాన్నిచ్చింది. అనుకోని వరంగా ఆ పురస్కార నిర్ణయం చేయడానికి నన్ను సంపాదకులు కోరడం ఆనందదాయకమైంది. గత సంవత్సరం 'రచన'లో ప్రచురింపబడిన అనువాద కథలన్నింటినీ చదవడం జరిగింది. భార్గవి మనసు తెలిసినదానిగా తను ఎలాంటి కథను ఇష్టపడి ఉండిఉంటుందో అలాంటి కథను ఎంపిక చేయడం జరిగింది. జూన్ 2008 'రచన'లో ప్రచురింపబడిన బకుల్ దవేగారి గుజరాతీ కథ 'అకారణంగా....'ను అనువదించిన పాలెపు బుచ్చిరాజుగారికి ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది. అనువాదకునకు అభినందనలు!

*– వై. యస్. లత*

# అకారణంగా

గుజరాతీ: బకుల్ దవే

తెలుగు: పాలెపు బుచ్చిరాజు



# మహత్తర మందుల మాంత్రికుడు



## డా॥ యల్లాప్రగడ సుబ్బారావు జీవిత చరిత్ర

### కమనశర్మ

> అనుకోని అనివార్య కారణాలు ప్రతిబంధకంకాగా
> 'నొప్పింపక తానొవ్వక...' అన్న సూత్రాన్ని
> పాటిస్తూ ఈ సంచికలో ప్రచురించాల్సిన
> భాగాలను ప్రచురించడంలేదు.
> పూర్తి వివరాలు వచ్చే సంచికలో....
>
> – సంపాదకుడు

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే 'గుడి' నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు.* **మార్చి, 2009** *'రచన'లో ప్రచురింపబడిన* – ***జారుడు మెట్లు* : గంటి భానుమతి ; *పిచ్చి యాది కేరాఫ్ కెపిహెచ్‌బి కాలని* : *సాయిరాం ఆకుంది*** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* – సంపాదకుడు

తెలుగు కథ శతవార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన

# కథల పోటీ ఫలితాలు

(ఈ కథల ప్రచురణ మే 2009 సంచిక నుంచీ
కౌముది మరియు రచన పత్రికలలో ప్రారంభమౌతుంది)

**TeluguPeople.com** వారి విశేష పురస్కారం (పదివేల రూపాయలు, రూ.10,000/-)
పొందిన కథ : చివరకు మిగిలేది - తాటిపాముల మృత్యుంజయుడు (కాలిఫోర్నియా)

ఒక్కొక్కటి రూ.1,500 బహుమతి పొందిన కథలు

| | |
|---|---|
| 1.సజీవ బంధాలు | డా.కె.వి.రమణ రావ్ (హైదరాబాదు) |
| 2.వోథామా! | వసుంధర (హైదరాబాదు) |
| 3.వ్యక్తిత్వం | కండ్లకుంట శరత్‌చంద్ర (హైదరాబాదు) |
| 4.అడుగుజాడలు | సుశీల (భీమవరం) |
| 5.స్వీకారం | అరుణ పప్పు (కోల్కటా) |
| 6.వీలునామా | స్వాతి శ్రీపాద (హైదరాబాదు) |
| 7.ఒడిగిన మహాసముద్రం | ఆకెళ్ళ శివప్రసాద్ (హైదరాబాదు) |
| 8.మగవాడు | పి.మనస్విని (విజయవాడ) |
| 9.ఎర్రరాయి ఉంగరం | ఆర్.శ్రీనివాస్ (బెంగుళూరు) |
| 10.పంచశిఖలు | ఆర్.శర్మ దంతుర్తి (యు.ఎస్) |
| 11.ఒంటరి | లక్ష్మి రాఘవ (కురబలకోట) |
| 12.ఆకలి వర్సెస్ సత్త(వ) | పెద్దాడ వెంకటేశ్వర్లు (సిర్పూర్ కాగజ్ నగర్) |
| 13.అవనిలో సగం | ఐశ్వర్య.పి. (విజయవాడ) |
| 14.ఇచ్చట కలలు అమ్మబడును | కర్రి శివాజీ (విశాఖపట్నం) |
| 15.విలువలకో బహుమతి | శారద (ఆస్ట్రేలియా) |
| 16. రావయ్యా..చందమామయ్యా | బి.వి.స్వరూప్ సిన్హా (కర్నూలు) |
| 17.ఆసరా | జయంతి వెంకట రమణ (విశాఖపట్నం) |
| 18.అజగరమ్ | కొంపెల్ల లక్ష్మి సమీరజ (హైదరాబాదు) |
| 19.మేరా భారత్ మహాన్ | పొత్తూరి విజయలక్ష్మి (హైదరాబాదు) |
| 20.ఏకైక అస్త్రం | కాశీభట్ల శశికాంత్ (తణుకు) |

## సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలు

| | |
|---|---|
| 1.మరి వీళ్ళో? | పాలపర్తి జ్యోతిష్మతి (అద్దంకి) |
| 2.ఆకుపచ్చని అనుభవం | య్యరమిల్లి విజయలక్ష్మి (తణుకు) |
| 3.సాక్షి | నాదెళ్ళ అనూరాధ |
| 4.ఆమ్మలు | డి.లలిత (కలవచర్ల) |
| 5.ఉగ్రవాదీ నమోన్నమః | జొన్నలగడ్డ రామలక్ష్మి (హైదరాబాదు) |
| 6.ప్రొఫెసర్ మూర్తి | కృష్ణ అక్కులు (కాలిఫోర్నియా) |
| 7.జమ్మడు | పాలకొల్లు రామలింగస్వామి (పార్వతీపురం) |
| 8.సిటుక్కు సిటుక్కు వాన సుక్క | శ్రీనివాస్ ప్రభల(హైదరాబాదు) |
| 9.ప్రాయశ్చిత్తం | ఎమ్.రమేష్ కుమార్ (నెల్లిమర్ల) |
| 10.అంతర్మథనం | దీప్తి కనుపర్తి (యు.ఎస్) |
| 11.సభాపర్వం | అల్లూరి గౌరి లక్ష్మి(హైదరాబాదు) |
| 12.కల కరిగింది | వియోగి |
| 13.ప్రవాహం | కె.ఎస్.వరలక్ష్మి (జగ్గంపేట) |
| 14.రైలుబండి | ఆర్.శ్యామల (విజయనగరం) |
| 15.ఒకనిజం - ఒక నమ్మకం | ఎమ్.సుగుణ రావు (హైదరాబాదు) |
| 16.పడమట సంధ్యారాగం | శ్రీమతి పరిపల్లి మంజుల (విశాఖపట్నం) |
| 17.ప్రేమకి ఎల్లలు లేవు | ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి (హైదరాబాదు) |
| 18.ఆలంబన | తేజోమూర్తుల ప్రకాశరావు (పార్వతీపురం) |
| 19. అమ్మోరి నవ్వు | నండూరి శ్రీనివాస్ (బెంగుళూరు) |
| 20.కట్టకడపటి కోరిక | అరిపిరాల సువర్ణ (బెంగుళూరు) |
| 21.అద్దె తల్లి | దానం ఉమాదేవి (మాచర్ల) |
| 22.గాజుగోడలు | వేద (యు.ఎస్) |

**ఈ పోటీలో విజేతలకి అభినందనలు!**

**పోటీని విజయవంతం చేసిన సాహిత్యాభిమానులకు కృతజ్ఞతాభివందనాలు..!!**

# సోది

"అబ్బాయేడీ?" ఇంట్లోకి అడుగు పెడుతున్న వెంకటప్పయ్య దాదాపు అరిచినట్లుగా అడిగాడు.

"ఏంటో విశేషం? మొహం అంత వెలిగిపోతోంది! మనవడు అమెరికా వెడుతున్నప్పుడు ఇరవయ్యేళ్ళ క్రితం చూశా అంత ఆనందాన్ని మొహంలో. నోట మాట కూడా రావట్లేదేంటి?" నరసమ్మ అడిగింది మొగుణ్ణి.

"ఇందాక వస్తుంటే రామిరెడ్డిగారు లేరూ? ఆయన కనిపించి, బలవంతంగా కారులో కూర్చోబెట్టి ఇంటికి తీసుకెళ్ళాడు. ఎంత మరియాద చేశాడనీ?"

"ఇన్నాళ్ళూ నీ మొహం చూడని వాడికి ఇప్పుడు నువ్వెందుకు కావల్సొచ్చిం దంటా?"

"నువ్వెప్పుడూ ఇంతే. అవతలి వాళ్ళు మనసులో ఏదో పెట్టుకుని తప్పితే మనతో మాట్టాడరనుకుంటావు. వాళ్ళ నాన్న, నేను ఎంతైనా ఒకే వూళ్ళో పుట్టి, ఒకే బళ్ళో చదివిన వాళ్ళం. నేను అయిదో క్లాసులో చదువు మానేసి వ్యవసాయం చేస్తే, ఆయన మాత్రం పట్టణానికెళ్ళి పదో క్లాసు దాకా చదివి వాళ్ళ నాన్న వ్యాపారం చూసుకున్నాడు."

"అందుకే ఈ వూళ్ళో ముప్పాతిక ఆయన్దీ, మిగిలింది వూళ్ళో వాళ్ళందరి దీను."

"అదే చెబుతున్నా. ఆయనే మన్నాడో తెల్సా? మన పొలాన్ని ఎకరానికి కోటి రూపాయలిచ్చి కొంటాట్ట!"

"ఇట్టాంటిదేదో వుంటుందని ముందే అనుకున్నా. అమ్మను అని ఖచ్చితంగా చెప్పావా, లేదా?"

"అదేమిటే, అట్టా తీసిపారేస్తావ్? కోటి రూపాయలంటే సామాన్య మనుకున్నా వేంటి? ఈ వూళ్ళో పదేళ్ళ క్రితం వందెక రాలకు ఇచ్చారా ధర! అది కూడా ఎందుకు? ఇళ్ళేసుకోవడానికి, అప్పుడు నువ్వు నన్నెంత పోరలేదూ మన పొలంలో కూడా వ్యవసాయాన్ని ఆపేసి అందరిలా ఎపార్ట్మెంట్లు వేయించమని? ఏదో, మా నాయన పొలం అని నేను పట్టుక్కూర్చో వడం వల్ల ఇవాళ ఈ రేటొచ్చింది."

"అమ్మి ఏం చేస్తావుటా, ఆ డబ్బుల్ని?"

ఆ ప్రశ్నతో వెంకటప్పయ్య మొహంలో ఆనందం మాయమయ్యింది.

"నువ్వనే దాకా నాకు ఆ ప్రశ్నే తట్టలేదు!"

"ముసలయ్యా, వూళ్ళో నీ ఇరవయ్యో వంతు వాటా కాస్తా ముప్పాతిక వంతుని తినెయ్యబోతోందయ్యా! ఒకప్పుడైతే ఈ రేటుకి పొలాన్నమ్మిన డబ్బుతో ఈ వూరేం ఖర్మ, పక్క పట్టణాన్ని కూడా కొనేసి వుండే వాడివి. ఇప్పుడు ఇళ్ళు అమ్ముదామంటే ఎవరూ గజానికి వెయ్యి రూపాయలు కూడా ఇవ్వడం లేదుట – నిన్న నీ కొడుకంటుంటే విన్లేదా?"

"వాళ్ళైనా ఎందుకు అమ్ముతున్నారను కుంటున్నావ్? ఇప్పుడు బియ్యం కిలో ఎంతుందో తెల్సా? వెయ్యి రూపాయలు. దాన్తస్సాదియ్యా, క్రితం నెల ఆరొందలే పలికింది!"

"ఇదసలే తుఫాన్లొచ్చే సీజన్. ఒక్క తుఫాను చాలు – చేతికొస్తున్న పంట నాశనమవడానికి. అదే జరిగితే వెయ్యేం ఖర్మ, పదివేలక్కూడా అమ్ముతారు. క్రితం ఏడాదిలాగా ఎవరికి పడితే వాళ్ళకి మాటివ్వక వడ్ల బస్తాలిస్తానని! మనకే ఎన్నుంటయ్యో తెలీదు."

"అదే చెప్పబోతున్నా. రామిరెడ్డి, పొలం తనకి అమ్మకపోతే ఫర్లేదన్నాడు గానీ, తనకి చెప్పకుండా మాత్రం ఎవరికీ వడ్లిస్తానని మాటివ్వద్దన్నాడు."

"ఇదెక్కడి చోద్యం? మన పొలంలో పండే వడ్లు మనకిష్టం వచ్చిన వాళ్ళ కిస్తాం. ఆయనకెందుకుటా మధ్యలో?"

"నీకు కావాల్సొచ్చినప్పుడు ఎరువులూ, పురుగుల మందులూ ఇప్పించలేదా? అన్నాడు"

"నే వద్దంటున్నా చంకలెగరేసుకుంటూ వెళ్ళావ్‌గా ఎంతైనా స్నేహితుడి కొడు కంటూ. ఏమిప్పించాడూ? ఆ ఎరువులు కలుపు మొక్కల్ని పెంచాయి గానీ పంటని పెంచాయా ఏం? ఆ పురుగుల మందులు సరేసరి. మనుషుల ప్రాణాలు తియ్యడానికి

తాడికొండ కె. శివకుమార శర్మ

తప్పు ఇంకెందుకు పనికి వచ్చాయ్? ఆ మందు తాగేగా మా చెల్లెలి మొగుడు ప్రాణాల్తీసుకున్నాడు?"

"అది పదిహేనేళ్ళ క్రితం. అయినా ప్రభుత్వం లక్ష రూపాయలిచ్చిందిగా."

"ఏంటయ్యా, తెలీనట్టు మాట్లాడ తావు? అందరూ తినగా దాని చేతికొచ్చిం దెంత? ముష్టి పదివేల రూపాయలు."

"అప్పుడు అమ్మకుండా వుండుంటే? ఇవ్వాళ్ళెట్టా వుండేదో చూడు!"

"సర్లే, పొలాన్ని అమ్మక చస్తారా మరి? వాళ్ళ అదృష్టం అది. ఆ స్థలంలో ఎపార్ట్ మెంట్లు కట్టారు గనక నిలవడానికి చోటైనా దొరికింది. మొగుడు చస్తే గానీ దాని అదృష్టం కలిసి రాలేదు."

"ఏం కలిసొచ్చింది? ఇప్పుడు చూడు – తినడానికి తిండి లేదు, కొనుక్కోగలిగిన పరిస్థితిలో అసలే లేరు."

"సర్లే, అందరూ నీ అంత అదృష్టవం తులే వుంటారా? సమయానికి మనవడు చేతికొచ్చి అమెరికా వెళ్ళాడు గనుక మనం మాత్రం పొలం అమ్మనవసర్లేకుండా బయటపడ్డాం."

"విత్తనాలకి డబ్బుల్లేక పొలాన్ని తాకట్టు పెట్టుకొమ్మంటే సేటేవన్నాడప్పుడు? 'పొలానికి విలువే ముందయ్యా, నీ దగ్గర తాకట్టు పెట్టుకుంటాను సరే, తర్వాత నువ్వు విడించుకోలేక పోతే కొనేవాడెవడున్నా డిప్పుడు? బంగారం వుంటే పట్రా. అయినా, ఎందుకయ్యా, ఆ పొలాన్ని పట్టుకు వేళ్ళాడతావ్? నువ్వు కూడా ఎపార్ట్‌మెంట్ల కిచ్చి కాలుమీద కాలేసు క్కూర్చోక?' నాకు వయసొచ్చింది కానీ దాన్తస్సాదియ్యా, మతి మరుపే ఇంకా రాలా."

"ఆ బంగారాన్నంతటినీ ఏం చేసుకుం టాడో ఇప్పుడు? తులం బంగారానికి కిలో

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



# అమృతవర్షిణి

## పాండ్రంకి సుబ్రమణి

ఎక్సైజ్ డిపార్ట్‌మెంటులోని వ్యావహారిక నియంత్రణా నియమాల్ని పూర్తి చేసుకుని, నిర్ధారించిన సుంకాల్ని వివిధ సర్కారు వారి ఖాతాల్లోకి జమకట్టి, జర్మన్ ఇంపోర్టెడ్ కారుని అధికార పూర్వకంగా హస్తగతం చేసుకున్నాడు రామభద్రం. యుక్త వయసులో ఉన్న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లే కాక – కొందరు సీనియర్ ఆఫీసర్లు కూడా కారు ఒంపుసొంపుల్నుండి చూపులు మరల్చుకోలేక, కదల్లేక అవస్థపడటం చూపుల కొన నుండి గమనించి రామభద్రం పెదవుల ఓర నుండి సన్నటి చిరునవ్వు చిలకరించాడు. కారు ప్యాకింగ్‌ని కుదురుగా ఊడదీసి నిల్చున్న ఇద్దరు సిబ్బందికి రెండు నూరు రూపాయల నోట్లు అందించి, కారు బాడీలోకి తొంగి చూసాడు.

ధృఢమైన సోలిడ్ ఆకారాన మిసిమిసి సింగారం ఒలికిస్తూ నిల్చున్న ఓ అపురూప లోహస్వరూపం! నవ్యతతో తొణికసలాడే ఓ అద్భుత యంత్ర నిర్మాణం! నవీన సేఫ్టీ బెల్టులతో పసందయిన మృదువైన సీట్లు అతని చూపుని ఆకట్టుకున్నాయి. రిమోట్ కంట్రోలర్ నొక్కి సెంట్రల్ లాక్ సిస్టమ్‌ని విడదీసి గుర్రపు నిగాళాన్ని తడిమినట్లు హెడ్‌లైట్లని, విండో స్క్రీన్ గ్లాసుని ఓసారి స్పృశించి, డ్రైవింగ్ సీట్లోకి హుషారుగా దూకాడు. కారు కీని జొప్పించి, సర్రుని రోడ్డుపైకి పోనిచ్చాడు. కొత్త కారు కొత్త వేగంతో ముఖమల్ వలువపై జాలువారుతున్న మెర్క్యురీ బిందువులా సజావుగా సాగిపోతోంది. కొన్ని నిమిషాలకి వాయువేగానికి సమానంగా అంతవరకూ అక్కడెక్కడో నక్కి దాక్కున్న ఆలోచనలు వలయాలుగా మారి అతణ్ని చుట్టుముట్టాయి. పొలోమని పెనవేసు కున్నియి. వాస్తవానికతడు రవంత హతాశుడయ్యాడు. అంతరంగంలో అంతెత్తున లేచిన ఆక్రోశాన్ని గమనించి – తనలోకి తను ఓసారి చూసుకొని – గతాన్ని తలుచుకొని.

వాస్తవానికా జర్మను కారు అతడికి మొదటిది కాదు. మూడవ వాహనం. మొదటిది చిన్నసైజు మారుతి. రెండవది టాటా సుమో. ఆది నుండి అతడికొక అబ్‌సెషన్. రకరకాల కార్ల సందడి. పలుదిశల ప్రతిఫలించే రంగుల మెరుపులు – జ్వలించే కలలు అతనికి ఎనలేని థ్రిల్ నిస్తుంది. ఈసారి మాత్రం భార్య కోరిక మేర ఓ వ్యాపార మిత్రుడి సహాకారంతో జర్మనీ నుండి సీసపు రంగు కారుని దిగుమతి చేయించాడు. కారు కంపెనీ వాళ్లు బ్రాంచి ముంబాయిలో ఉంది. ఆ బ్రాంచీ వాళ్ల ద్వారా లావాదేవీలు జరిపించి, కారుని విశాఖ రేవులోకి చేర్పించాడు. అప్పుడతని మనసు – అతనికి తెలియకుండానే – ప్రాత డొక్కు కారు నుండి హఠాత్తుగా ఊడిపడ్డ చక్రంలా వేరుపడి గతకాలపు లోయలోకి దిగబడిపోయింది. నలువైపులా జ్ఞాపకాల దీపికలు ఫెళ్లున వెలిగాయి. మరికాసేపటికి అవి దివిటీల్లా మారి పాత రోజుల్లోకి తొంగి చూడమని ఆదేశించాయి.

రామభద్రం కారు వేగాన్ని తగ్గించి బరువుగా నిట్టూర్చాడు. కణతల్లోని రక్తనాళాలు పొంగాయి. వినూత్న విశాఖరాగ్రపు మలుపుల్ని అధిగమించడం మాట అటుంచి కారుని తోలే ప్రసక్తి ప్రక్కనుంచి – తనెన్నడైనా అనుకున్నాడా కనీసం కారు ముందు నిల్చోగలడని! జీవన చక్ర పరిభ్రమణలో ఎన్ని పల్టీలు, మరెన్ని ఒడిదుడుకుల్ని ఎదుర్కొని – ఈనాడు ఇలా ఇక్కడకు చేరుకోగలిగాడు. అర్ధాంతరంగా చదువు నిలిపి, అంధకార గతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నప్పుడు – బోరా తెగకు చెందిన ఓ తురక వ్యాపారస్థుడు తొలకరి చినుకులా ఎదురయి తన దిగుమతి ఎగుమతి సంస్థలో డెస్క్ క్లర్క్‌కి అసిస్టెంట్‌గా ఉంటావా అని అడిగాడు. కాదనడం అటుంచి – ఆలోచించడానికే ఆస్కారం లేనప్పుడు తన నోటి పలుకుకి విలువెక్కడిది? చిన్ననాటి నుండే రంగుల వలయాల్లో పీలికలుగా పెంచుకున్న వన్నెచిన్నెల కలల్ని ఓ మూల మూట గట్టి సాహిబుగారి సహాయంతో పాస్‌పోర్టు సంపాదించుకుని అతని వెంట దుబాయ్ వెళ్లిపోయాడు. జీవితానికావల చేరుకున్నాడు. నావ లేని త్రోవలో పయనించడానికి పూనుకున్నాడు. అంతే – ఆ సుదూరతా, ఆనంత దిగంతాల్లోని విస్తరత, నలువైపులా వైచిత్రిని సంతరించుకున్న ఆ కొత్త వాతావారణము తన బాధల గాయాలకు లోతైన శమము లందిచ్చాయి. అటుపైన కొన్నాళ్లు – కాదు – కొన్నేళ్లవరకూ తను స్వదేశ తీరాల వేపు చూపెత్తి చూడలేదు. ముందు చూపుని సమకూర్చుకొని ఉద్యోగంలోని ఎగుడు దిగుళ్ల రాపిడిని తట్టుకుంటూ పనితీరులోని మెలుకువల్ని దీక్షతో నేర్చుకుంటూ కాళ్లక్రింద నేలను స్పర్శించడమే మర్చిపోయాడు తను. ఆ విధంగా ఆరేళ్ల హడావిడి వాతావరణంలో నింపాదిగా ఓసారి తలెత్తి చూసేటప్పటికి కాలం దొర్లిపోయిన వైనం తెలిసొచ్చింది.

జ్ఞానోదయం కోసం పరితపించే వ్యధిత జీవాత్మలా సముద్రపుటొడ్డున ఓ రోజు ఒంటరిగా కూర్చుని తర్జన భర్జనలు చేస్తుండగా తెలిసొచ్చింది – తన బ్యాంకు సేవింగు బ్యాలెన్సు ఊహకందనంతగా ఉబ్బిందని. అప్పుడు తనకి మొదటిసారిగా ఉన్నూరు బలంగా గుర్తుకు వచ్చింది. ఆకాశవీధిలో కదిలిపోయే వెండి మబ్బుల్లా బంధువులు, రక్తసంబంధీకులు కనుసన్నల్లో మెదిలారు. తలచుకున్నప్పుడు గుండె ఎగిసిపడింది. శ్వాసెడు గాలి, గుక్కెడు నీరు, పట్టెడన్నం తన స్వంత దేశంలో కరువైపోయాయి కదా! తనపైన తనకే నమ్మకం చాలక, మరలెక్కడ మనసు మార్చుకుంటాడేమోనని శంకాన్విత హృదయుడై మరునాడే తన నిర్ణయాన్ని తెలియచేసి, సాహిబుగారికి నమస్కారాలందజేసి తోటి సిబ్బందికి ధన్యవాదాలర్పించి, ఖాతాలన్నీ సరిచేసుకుని తిన్నగా ముంబయి చేరాడు. అద్దమరేయి ఆరాటపడే మనసు అర్ధాంతరంగా అటువంటి పనులే చేయిస్తుంది మరి!

ముంబాయిలో మరొకమారు మరొక ఇంపోర్టు ఎక్స్‌పోర్టు కంపెనీలో డెస్క్ క్లర్క్‌గా చేరాడు. పలు కార్మిక చట్టాల్లోని అంశాలను నియమాలను ఆకళింపు చేసుకుని, స్వానుభవాన్ని సోపానంగా మలచుకొని తన మేనమామ ఊరైన భీమునిపట్నంలో స్వంతంగా ఎగుమతి దిగుమతి సంస్థను స్థాపించాడు. పెట్టుబవి ముఖం చూడకుండా, కాలయాపన అవుతుందన్న దిగులు గురించి తలపోయకుండా – ఉద్యోగాల్ని వర్షాకాలపు శిబిరంగా మార్చుకునే దూరప్రాంతాల సిబ్బందిని రప్పించకుండా – స్థానిక సిబ్బందికి – తెలుగు మాధ్యమంలో పట్టభద్రులైన వారికి సహితం తగురీతిన తర్ఫీదు నిచ్చి, క్రమబద్ధమైన పద్ధతుల్లో సంస్థ మేనేజ్‌మెంట్‌ని ఉన్నత ప్రమాణాల కొలతబద్దతో పటిష్టం చేసి, వాతావరణంలో మౌలిక విలువల్ని విస్తృతపరచి, దృఢమార్గాన – అంచెలంచెలుగా అంతర్జాతీయస్థాయిలో వ్యాపార సంబంధాలు నెలకొల్పాడు. నేడు ఈ స్థితికి చేరుకున్నాడు.

అప్పుడు హఠాత్తుగా – అసంకల్పి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




ముగింపు తేది : 10 - 06 - 2009

**పాఠకవర్యులారా!**

**కథాప్రహేళికలో కలం పెట్టండి!!**

- 'కథాప్రహేళిక'లో ప్రకటింపబడే కథల మీద రెండు పేజిలకు మించని విశ్లేషణలు పంపాలి.
- బహుమతి పొందిన రెండు విశ్లేషణ లకు చెరొక నూటపదహారు రూపాయలు విలువచేసే కథాసంకలనాలను అందజేయడం జరుగుతుంది.

**కూపను జతచేయడం మరువకండి!**

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai, Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Graphics, 1-8-540/2l, Chikkadpally, Hyderabad - 500 020.